RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 128 | జూన్ 08 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 128 | JUN 08 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


రాయలసీమలోకి ప్రవేశించిన రుతుపవనాలు 2

# నిరుద్యోగులే టార్గెట్.. కాంగ్రెస్ వైఫల్యాలపై ఏనుగుల రాకేష్ రెడ్డి ముందస్తు వ్యూహం

- పట్టభద్రుల నియోజకవర్గంలో గులాబీ పునరుజ్జీవనం.. ఏనుగుల రాకేష్ రెడ్డి గ్రాండ్ ప్లాన్
- ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ స్థానంపై ఫోకస్..
- మల్లన్న గ్రాఫ్‌కు బ్రేక్ వేసేలా.. 'అకడమిక్' పద్ధతిలో దూసుకుపోతున్న ఏనుగుల రాకేష్ రెడ్డి
- వరంగల్ సెంటిమెంట్, మేధో సంపత్తే అస్త్రాలుగా.. కాంగ్రెస్‌కు సవాల్ విసురుతున్న ఏనుగుల రాకేష్ రెడ్డి
- నిరుద్యోగ యువతకు అండగా.. ఈ నెల 8న "రాకేష్ రెడ్డి ఈ క్లాస్ రూమ్ యాప్" లాంచ్
- కొత్తగూడెం క్లబ్‌లో అవగాహన సదస్సు..

ఉచిత యాప్ లాంచ్ కార్యక్రమానికి ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపు





కొత్తగూడెం జూన్ 07 (జన సంఘర్షణ)
ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయాలు అప్పుడే వేడెక్కాయి. ప్రస్తుత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పదవీకాలం 2027 మార్చి 29తో ముగియనుండటంతో, ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఒకప్పటి ఉద్యమాల గడ్డపై గులాబీ జెండాను మళ్లీ ఎగురవేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ యువ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి చురుగ్గా పావులు కదుపుతున్నారు.

విద్యావంతుడు, నియోజకవర్గ సమీకరణాలపై పట్టున్న నాయకుడిగా పేరున్న ఏనుగుల రాకేష్ రెడ్డి ఈసారి ఎలాగైనా పట్టభద్రుల స్థానాన్ని కైవసం చేసుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు ఆయన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వంపై ఉన్న నిరుద్యోగ వ్యతిరేకతను తనకు అనుకూలంగా మలుచుకుంటూ, యువతతో నేరుగా మమేకమయ్యేందుకు ఏనుగుల రాకేష్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు.


ఈ నియోజకవర్గం తెలంగాణలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రాంతం కావడం విశేషం. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఈ స్థానంలో ఓటర్ల తీర్పు ఎప్పుడూ ఒకేలా ఉండదు. నల్గొండ-ఖమ్మం బెల్ట్ సాంప్రదాయకంగా లెఫ్ట్ ఐడియాలజీ, కాంగ్రెస్ బలం ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, వరంగల్ ఎప్పుడూ తెలంగాణ ఉద్యమాలకు, బిఆర్ఎస్ అండగా నిలిచింది.

ఈ నేపథ్యంలో వరంగల్ కు చెందిన ఏనుగుల రాకేష్ రెడ్డిని బరిలోకి దింపడం ద్వారా వరంగల్ సెంటిమెంట్‌ను క్లెయిమ్ చేసుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఉన్నత విద్యావంతుడైన బలమైన సామాజికవర్గ నేతగా అందరినీ కలుపుకుపోయే వ్యూహాన్ని రచిస్తున్నారు. అధిష్టానం ఆశీస్సులతోనే ఏనుగుల రాకేష్ రెడ్డి ఇప్పటినుంచే గ్రౌండ్ లెవెల్ లో తన పని మొదలుపెట్టినట్టు సమాచారం.

➤ మిగతా 2వ పేజీలో..

# అమెరికాలో పేలిన గన్

## ఇద్దరు దుండగుల కాల్పుల్లో 12 మంది మృతి..




న్యూఢిల్లీ (జన సంఘర్షణ)
అమెరికాలో గన్ కల్చర్ మరోసారి పగడవిప్పింది. ఓహియో స్టేట్‌లోని టోలెడో నగరంలో ఎంతో ఉత్సాహంగా సాగుతున్న సాంప్రదాయ వేసవి ఉత్సవం 'ఓల్డ్ వెస్ట్ ఎండ్ ఫెస్టివల్' ఒక్కసారిగా రక్తసిక్తమైంది. కమ్యూనిటీ ఫెస్టివల్‌లో ఇద్దరు దుండగులు ఒకరినొకరు లక్ష్యంగా చేసుకుని జరిపిన కాల్పులు.. అక్కడ లైవ్ మ్యూజిక్ వింటూ ఆహ్లాదంగా గడుపుతున్న అమాయక ప్రజలకు శాపంగా మారాయి. ఈ విచక్షణారహిత కాల్పుల్లో 12 మంది బుల్లెట్ గాయాలపాలవగా.. ఘటనా స్థలం నుండి తప్పించుకున్న నిందితుల కోసం పోలీసులు వేట సాగిస్తున్నారు. ఉల్లాసంగా సాగుతున్న ఉత్సవంలో ఒక్కసారిగా హంగామా నగరంలోని చారిత్రక ప్రాంతంలో ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'ఓల్డ్ వెస్ట్ ఎండ్ ఫెస్టివల్' ముగింపు వేడుకల సందర్భంగా శనివారం (జూన్ 6, 2026) సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ప్రాణభయంతో పరుగులు: అక్కడ ఏర్పాటు చేసిన ఒక ఉద్యానవనంలో (టాతీఎశీతీవ్బఎ) స్థానికులు తమ కుటుంబాలు, పిల్లలతో కలిసి కూర్చుని లైవ్ మ్యూజిక్ వింటూ ఆనందంగా గడుపుతున్నారు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు పరస్పరం గొడవ పడుతూ.. ఒకరిపై ఒకరు తుపాకులతో విచక్షణారహితంగా కాల్పులు జరుపుకోవడం ప్రారంభించారు. నేలపై పడుకున్న జనం: హఠాత్తుగా పెద్ద పెట్టున వినిపించిన తుపాకీ శబ్దాలతో ఉత్సవానికి వచ్చిన వందలాది

➤ మిగతా 2వ పేజీలో..

# ఎఈఈల నోటిఫికేషన్




హైదరాబాద్ (జన సంఘర్షణ)
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిరుద్యోగులకు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీపి కబురు అందించింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పరిధిలో 'అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్' పోస్టుల భర్తీకి బోర్డు నోటిఫికేషన్ నెం. విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా మొత్తం 19 ఖాళీలను భర్తీ చేయనున్నారు. అర్హత మరియు ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 10, 2026 నుంచి ఆన్‌లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. విద్యార్హతలు, వయోపరిమితి మరియు దరఖాస్తు రుసుము పూర్తి వివరాలు ఇవే!

కావలసిన అర్హతలు:
ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సివిల్, మెకానికల్, కెమికల్, బయో-టెక్నాలజీ, మైనింగ్ లేదా ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్ విభాగాలలో బీఈ లేదా బీటెక్ పూర్తి చేసి ఉండాలి. వీటితో పాటు ఏఎంఐఈ (ఇండియా) సివిల్ పరీక్షలో పాసైన వారు లేదా ఏదైనా ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా ఈ ఉద్యోగాలకు అర్హులు.

వయోపరిమితి: జులై 1,

# విషవాయువు లీకై నలుగురు మృతి

సూరత్ (జన సంఘర్షణ)
గుజరాత్ రాష్ట్రం సూరత్ నగరంలోని అశ్విని కుమార్ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఒక ఆభరణాల తయారీ సంస్థలో జరిగిన సూరత్ విషవాయువు లీక్ ఘటన నలుగురు కార్మికుల ప్రాణాలను బలిగొంది. శుద్ధి ప్లాంట్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విషవాయువు పీల్చడంతో కార్మికులు అక్కడికక్కడే స్పృహ కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. ట్యాంక్ లో పేరుకుపోయిన అధిక విషవాయువుల సాంద్రత ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించింది. సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ట్యాంక్ లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీశారు. వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే కార్మికులు మరణించినట్లు వెల్లడించారు. ట్యాంక్ లో పేరుకుపోయిన

➤ మిగతా 2వ పేజీలో..

# నిరుద్యోగులే టార్గెట్.. కాంగ్రెస్ వైఫల్యాలపై ఏనుగుల రాకేష్ రెడ్డి ముందస్తు వ్యూహం

**మొదటిపేజీ తరువాయి..** గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుతో ఈ స్థానంలో బిఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ, ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఆధిపత్యం ఇప్పుడు గులాబీ పార్టీకి పెద్ద సవాలుగా మారింది. అయితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గత ఉప ఎన్నికల్లో పోటీ చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి సైతం అధికార పార్టీకి గట్టి పోటీనే ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించారు.

ప్రస్తుత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గ్రాఫ్ గతంతో పోలిస్తే కొంత భిన్నంగా ఉండటం ఏనుగుల రాకేష్ రెడ్డికి కలిసివచ్చే అంశంగా మారుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం సోషల్ మీడియా వేదికగా, వ్యవస్థపై తిరుగుబాటుదారుడిగా మల్లన్న లక్షలాది మంది పట్టభద్రులను ఆకర్షించారు. అయితే గెలిచిన తర్వాత మారిన పరిణామాలు, సొంత పార్టీ స్థాపన ఆయనకు మైనస్ గా మారే అవకాశం ఉంది.

ప్రస్తుతం గ్రూప్స్ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ వాయిదాలు వంటి అంశాలపై నిరుద్యోగుల్లో ఉన్న అసంతృప్తి నేరుగా మల్లన్నపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ తరుణంలో ఏనుగుల రాకేష్ రెడ్డి నిరుద్యోగ యువతలో ధైర్యం నింపుతూ, అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు. మల్లన్నది ఎక్కువగా 'టాక్ షో' స్టైల్ రాజకీయం అయితే, ఏనుగుల రాకేష్ రెడ్డి 'అకడమిక్ అండ్ స్ట్రక్చర్డ్' పద్ధతిలో గ్రౌండ్ లెవెల్లో పనిచేస్తున్నారు.

కోచింగ్ సెంటర్లు, గైడెన్స్ క్లాసులు వంటి వినూత్న పద్ధతుల ద్వారా నిరుద్యోగుల్లో నమ్మకాన్ని కలిగిస్తూ ఏనుగుల రాకేష్ రెడ్డి జనాల్లోకి వెళ్తున్నారు. ఈ నియోజకవర్గంలో కేవలం నిరుద్యోగులే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా డిసైడింగ్ ఫ్యాక్టర్ కానున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగుల్లో బకాయిలు, పాత పెన్షన్ విధానంపై స్పష్టత లేకపోవడం వంటి అసంతృప్తులు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే బిఆర్ఎస్ అధిష్ఠానం ఏనుగుల రాకేష్ రెడ్డిని రంగంలోకి దించడం వెనుక పెద్ద స్కెచ్చే ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతిసారీ కొత్తగా ఓటర్ల నమోదు చేసుకోవాల్సి రావడంతో, ఏనుగుల రాకేష్ రెడ్డి అప్పుడే ప్రతి జిల్లాలో స్పెషల్ ఫోకస్ పెట్టి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు.

గత 2024 ఉప ఎన్నికల్లో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొనగా మొత్తం పోలైన ఓట్ల సంఖ్య 3,36,013 గా నమోదైంది. కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి 1,04,248 ఓట్లతో స్వల్ప తేడాతో ద్వితీయ స్థానం సాధించారు. బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి 43,313 ఓట్లకు పరిమితమయ్యారు.

గత ఎన్నికల్లో తృటిలో విజయాన్ని కోల్పోయిన ఏనుగుల రాకేష్ రెడ్డి, ఈ సారి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను పూర్తిగా అనుకూలంగా మార్చుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నిక కేవలం ఒక ఎమ్మెల్సీ సీటు గెలవడం మాత్రమే కాదు.. తెలంగాణాలో బిఆర్ఎస్ పునరుజ్జీవనానికి ఇది ఒక యాసిడ్ టెస్ట్ లాంటిదని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

అసెంబ్లీ ఓటమి తర్వాత నిరుత్సాహపడిన గులాబీ శ్రేణులకు ఈ ఎన్నికల్లో విజయం బూస్టింగ్ ఇవ్వనుంది. విద్యావంతులు, ఉద్యోగులు ఇచ్చే తీర్పు రాష్ట్ర రాజకీయ గమనాన్ని మారుస్తుంది. అందుకే ఏనుగుల రాకేష్ రెడ్డి లాంటి యువ, మేధో సంపత్తి ఉన్న నేతను ముందు పెట్టి బిఆర్ఎస్ వేస్తున్న అడుగులు కాంగ్రెస్కు గట్టి సవాలు విసరడం ఖాయంగా కనిపిస్తోంది.

ఇందులో భాగంగానే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు, యువతకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఏనుగుల రాకేష్ రెడ్డి సరికొత్త అడుగు వేశారు. ఇండస్ ఫౌండేషన్ అధినేతగా ఆయన ప్రతిష్టాత్మకమైన చక్రవర్తి ఈ క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో ఒక ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించారు. "రాకేష్ రెడ్డి ఈ క్లాస్ రూమ్ యాప్" పేరుతో రూపొందించిన ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఈ నెల 8న ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ యాప్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సంబంధించిన కోర్సులు మరియు స్టడీ మెటీరియల్ పూర్తిగా ఉచితంగా లభిస్తాయని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రకటించారు.

ఈ యాప్ లాంచ్ ప్రోగ్రామ్, అవగాహన సదస్సుకు కొత్తగూడెం జిల్లా విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 8న కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. లక్ష్య సాధనలో తోడుగా ఉండేందుకు అందిస్తున్న ఈ ఉచిత అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎఈఈల నోటిఫికేషన్

**మొదటిపేజీ తరువాయి...** 2026 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 ఏళ్లు, గరిష్ట వయస్సు 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఈడబ్ల్యుఎస్ (ఖాళీ) అభ్యర్థులకు 5 సంవత్సరాల వయోసడలింపు ఉంటుంది. అలాగే దివ్యాంగులకు (గాం) 10 సంవత్సరాల వరకు గరిష్ట వయోపరిమితి సడలింపు వర్తిస్తుంది.

ఫీజు మరియు అప్లికేషన్ ప్రాసెస్:

అర్హులైన అభ్యర్థులు జూలై 17, 2026వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు ముందుగా టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో 'వన్ టైమ్ రిజిస్ట్రేషన్' (గా=) ప్రక్రియను పూర్తి చేయాలి. ఆ తర్వాతే లాగిన్ ఐడీ ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేయాలి. దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు కింద ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1,000, ఎస్సీ, ఎస్టీ మరియు పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. దీనికి అదనంగా రూ.120 పరీక్ష ఫీజు ఉంటుంది. అయితే నిరుద్యోగ అభ్యర్థులకు ఈ పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

ఎంపిక విధానం, సిలబస్ మరియు జీతభత్యాల వివరాలు:

ఎంపిక ప్రక్రియ మరియు వేతనం:

అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ఆబ్జెక్టివ్ తరహాలో సాగే కంప్యూటర్ ఆధారిత పరీక్ష లేదా ఓఎంఆర్ (గావీ=) రాత పరీక్ష ద్వారా జరుగుతుంది. ఈ పరీక్షల్లో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది నియామకాలు ఉంటాయి. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.54,220 నుంచి ప్రారంభమై గరిష్ఠంగా రూ.1,33,630 వరకు ఆకర్షణీయమైన వేతనం లభిస్తుంది. కాగా, ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షలను సెప్టెంబర్ 2026లో నిర్వహించనున్నట్లు బోర్డు స్పష్టం చేసింది.

రాత పరీక్ష విధానం:

ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష మొత్తం రెండు పేపర్లలో 450 మార్కులకు జరుగుతుంది. ఇందులో పేపర్-1 కింద 'జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్'కు 150 మార్కులు, పేపర్-2 కింద 'సివిల్ ఇంజినీరింగ్ (డిగ్రీ స్థాయి)' సబ్జెక్టుకు 300 మార్కులు కేటాయించారు. క్వాలిఫైయింగ్ మార్కుల విషయానికి వస్తే.. ఓపెన్ కేటగిరీ (గాజ) అభ్యర్థులు కనీసం 40 శాతం, బీసీలు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగులు 30 శాతం కనీస మార్కులు సాధించాల్సి ఉంటుంది.

## విషవాయువు లీకై నలుగురు మృతి

**మొదటిపేజీ తరువాయి...** అధిక విషవాయువుల సాంద్రత వల్లే వారు ఊపిరి ఆడక చనిపోయారని ప్రాథమికంగా గుర్తించారు. ఊపిరి ఆడక చనిపోయారని పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. ఆభరణాల సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉందా అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ట్యాంక్ శుభ్రం చేసే సమయంలో కార్మికులకు కనీస రక్షణ పరికరాలు అందించారా లేదా అని ఆరా తీస్తున్నారు. మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది.

### గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలు

**ఎస్ఓటీ పోలీసుల మెరుపు దాడి**

**హైదరాబాద్,** శంషాబాద్ మండలంలోని బురుజుగడ్డ తండాలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న కోడిపందాల స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. బుర్జుగడ్డ తండా శివారు ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని, నిబంధనలకు విరుద్ధంగా, రహస్యంగా ఈ కోడిపందాలను నిర్వహిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, పందాల స్థావరాన్ని చుట్టుముట్టి అక్రమంగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని రట్టు చేశారు. ఈ దాడిలో కోడిపందాలు కాస్తూ, జూదానికి పాల్పడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పోలీసులు సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా ఘటనాస్థలం నుంచి భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. పందాల కోసం సిద్ధం చేసిన రూ. 3,82,000 నగదుతో పాటు, పందాలకు ఉపయోగిస్తున్న కోళ్లను మరియు నిందితులు అక్కడికి చేరుకోవడానికి ఉపయోగించిన వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అయితే, ఈ కోడిపందాల నిర్వహణను వెనకుండి నడిపిస్తూ, అంతా తానై పర్యవేక్షిస్తున్న ప్రధాన నిర్వాహకుడు మాత్రం పోలీసులు రాకను గమనించి అక్కడి నుంచి చాకచక్యంగా తప్పించుకున్నాడు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఆ ప్రధాన నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## అమెరికాలో పేలిన గన్

**మొదటిపేజీ తరువాయి...** మంది ప్రజలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. తప్పించుకునే మార్గం లేక చాలామంది ప్రాణాలు దక్కించుకోవడానికి నేలపైనే బోర్లా పడుకున్నారు. అమెరికా నావికాదళ మాజీ సైనికుడి సాహసం ఉత్సవాల భద్రత కోసం అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు శబ్దాలు విన్న వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే అదే సమయంలో అక్కడ ఉన్న కెవిన్ బెర్రీ అనే స్థానిక వ్యక్తి ఈ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు.ఫస్ట్ ఎయిడ్ సాయం: అమెరికా నౌకాదళంలో పనిచేసి, వైద్య రంగంలో శిక్షణ పొందిన కెవిన్.. కాల్పులు ఆగిపోగానే భయపడకుండా ధైర్యంగా ముందుకు కదిలారు. పార్కు అంతటా వివిధ ప్రాంతాల్లో బుల్లెట్ గాయాలతో పడి ఉన్న బాధితులకు పోలీసులు వచ్చేలోపే ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపారు. తాను స్వయంగా ఐదుగురు బాధితులను రక్షించానని ఆయన పేర్కొన్నారు.

టోలెడో డిప్యూటీ పోలీస్ చీఫ్ జో హెఫెర్నన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కాల్పుల ఘటనలో మొత్తం 12 మంది బుల్లెట్ గాయాలపాలయ్యారు.

ఇద్దరి పరిస్థితి విషమం: గాయపడిన బాధితుల వయసు 14 ఏళ్ల నుండి 61 ఏళ్ల మధ్య ఉంది. వీరిలో ఎక్కువ మంది 20 ఏళ్ల వయసున్న యువకులే కావడం గమనార్హం. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

ఆయుధం స్వాధీనం: కాల్పుల అనంతరం నిందితుల్లో ఒకరు తన వద్దనున్న తుపాకీని సంఘటనా స్థలానికి కేవలం 50 అడుగుల దూరంలోనే విసిరేసి పారిపోవడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. అధికారులు ఆ ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ, సోషల్ మీడియా వీడియోల ఆధారంగా నిందితుల కోసం భారీ మ్యాన్‌హంట్ ప్రారంభించారు.

### రాయలసీమలోకి ప్రవేశించిన రుతుపవనాలు

**సాధారణం కంటే తక్కువ వర్షపాతం**

**విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్**


**అమరావతి, :** రాయలసీమలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రానున్న 2 నుంచి 3 రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రఖర్ జైన్ ఈరోజు(శనివారం) ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక వాతావరణ మార్పులతో కొంత మేర వర్షలోటు భర్తీ అయ్యే సూచనలు ఉన్నాయని తెలిపారు. రుతుపవనాల గమనంలో తరచూ విరామాలు ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. రైతులు పంట ప్రణాళికల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలవరం, గోదావరి జిల్లాలు, రాయలసీమలో తక్కువ వర్షపాతం అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అధిక వర్షపాతం సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించారు. పల్నాడు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో

మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని తెలిపారు. 58 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 104 మండలాల్లో వడగాడ్పులు ఉన్నాయని హెచ్చరించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉందని వెల్లడించారు. పలు జిల్లాల్లో 42 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని అన్నారు. ప్రజలు ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉరుములు, పిడుగుల సమయంలో చెట్ల కింద నిలబడొద్దని హెచ్చరించారు. రైతులు, పశుకాపరులు మేఘావృత వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేవారు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలని తెలిపారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి జోరుగా ఇసుక త్రవ్వకాలు

- మహారాష్ట్ర గంజ్ గవులో ఇసుక పర్మిషన్ల పేరుతో తగ్గేలి మంజీరా సరిహద్దు ప్రాంతం అనగా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మహారాష్ట్ర క్వారీ వారు జోరుగా ఇసుక త్రవ్వకాలు
- దానికి తగ్గేలీతో పాటు.. పలుచోట్లకొంతమంది సపోర్ట్.
- కొంతమంది ముడుపుల ఆశలు మరికొంతమంది జీరో దందాతో ట్రాక్టర్ ద్వారా ఇసుక బోధన్‌తో పాటు పలుచోట్ల తరలింపు



బోధన్ /తగ్గేలీ/జూన్ 7/(జన సంఘర్షణ)
నిజామాబాదు జిల్లా బోధన్ నియోజకవర్గంలోని తగ్గేలి మంజీర సరిహద్దు ప్రాంతంలో మహారాష్ట్ర క్వారీ వారు శనివారం అర్ధరాత్రి జోరుగా ఇసుక త్రవ్వకాలు చేస్తున్న దృశ్యాలు ఇలా చిక్కాయి. అయితే ప్రతిరోజు అర్ధరాత్రి , రాత్రి, పగలు అనే తేడా లేకుండా పెద్ద డోజర్ల ద్వారా జెసిబిల ద్వారా తవ్వకాలు చేస్తూ మహారాష్ట్రకు భారీగా తరలిస్తున్నారు. అయినా ఎవ్వరు పట్టించుకోకపోవడం విడ్డూరమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర వారు గంజిగావ్ మంజీరా సరిహద్దు ప్రాంతం అనగా మహారాష్ట్ర మంజీరా సరిహద్దు ప్రాంతంలో క్వారీలు అనగా ఇసుక తరలింపుకు పర్మిషన్ ఉండగా సదురు మంజీరా సరిహద్దు ప్రాంతం అనగా మహారాష్ట్ర మంజీరా సరిహద్దు ప్రాంతంలో ఇసుక లేకపోవడంతో మహారాష్ట్ర క్వారీ వారు చేసేది ఏమీ లేక తెలంగాణ మంజీరా సరిహద్దు ప్రాంతం అనగా తగ్గేలీ గ్రామ మంజీరా సరిహద్దు ప్రాంతంలో ఇసుకను కొంతమందితో కమిట్మెంట్ అనగా కొంతమందికి మామూలు ఇస్తూ కొంతమందికి జీరో వ్యాపారం ద్వారా ఇసుక ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకొని వారి యొక్క దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగించుకుంటున్నారని పలువురు పలు విమర్శలు చేస్తుండగా దీనిపై ఎలాంటి చర్యలు అధికారులు కానీ పాలకులు కానీ తీసుకోకపోవడం విడ్డూరం అని ప్రజలు వారి తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనేక రోజుల నుంచి పగలు రాత్రి తేడా లేకుండా మహారాష్ట్ర ఇస్కా క్వారీ పర్మిషన్ పేరుతో భారీగా మహారాష్ట్రకు తెలంగాణ ఇసుక తరలిస్తున్నప్పటికీ ఇక్కడున్న అధికారులు గానీ ఇతరులు గాని పట్టించుకోకపోవడం అదేవిధంగా పాలకులు పట్టించుకోవడం విడ్డూరమని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ మంజీరా సరిహద్దు ప్రాంతం మంజీరా లో ఉన్న ఇసుక తెల్ల బంగారంతో సమానం అలాంటి ఇసుక మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం వారు మహారాష్ట్ర వారు జోరుగా తరలిస్తూ అక్కడ భారీ రేట్ల కు విక్రయాలు చేస్తున్నారని వీటి పై నిగా పెట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జోరుగా మహారాష్ట్ర క్వారీ వారు తగ్గేలీ మంజీరా సరిహద్దు ప్రాంతంలో ఇసుక జోరుగా త్రవ్వకాలు చేస్తున్న, ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరమని అర్ధరాత్రి ఇసుక త్రవ్వకాలు ఏమిటని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు, స్థానికంగా ఉన్నవారు కొంతమంది వారికి సపోర్ట్ చేస్తున్నారని కొంతమంది మామూలు తీసుకోవడం మరి కొంతమంది ఇసుక తరలింపులో ఒప్పందాలు కుదుర్చుకొని ఈ దందా జోరుగా కొనసాగిస్తున్నారని వీటి పై స్పందించకపోవడం చాలా దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇక్కడున్న అధికారులు గానీ అదే విధంగా పాలకులు గానీ దీనిపై దృష్టి పెట్టాలని తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మహారాష్ట్ర క్వారీ వారు జోరుగా తరలింపు చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రజలు వస్తున్న వర్షం కురిపిస్తున్నారు. ప్రతిరోజు పగలు రాత్రి అని తేడా లేకుండా మహారాష్ట్ర క్వారీ వారు ఇసుక తరలింపు చేస్తుంటే భూసారం నిస్సారవంతమై, వాల్టా చట్టం తూట్లు పడి భావితరాల వారికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు.

# రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ ప్రభావితం చేస్తోంది

- ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, జూన్ 7( జన సంఘర్షణ ):
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగబద్ధ సంస్థల్లో జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. డిచ్‌పల్లి మండల శివారులోని అమృత గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 293 మంది కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ అందించారు. ప్రత్యేక శిక్షకులుగా నాగరాజు గౌడ్, దుర్గేష్ గౌడ్, బోయ నగేష్ వ్యవహరించి, ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రొజెక్టర్ ద్వారా నిర్వహించిన శిక్షణలో ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, వివరాల మార్పులు, చట్టబద్ధ ఫారమ్‌ల వినియోగం, బూత్ లెవెల్ ఏజెంట్ల బాధ్యతలు వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు జరగనున్న సర్ ప్రక్రియలో ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూడాలని, ప్రతి ఇంటిని సందర్శించి 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. వలస వెళ్లిన కుటుంబాలు, కొత్తగా వచ్చిన కుటుంబాల వివరాలు సేకరించడం, ప్రజలకు ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికుల్లా పనిచేసి పార్టీ ఓట్లను కాపాడాలని, ప్రతి బూత్‌ను పార్టీ బలానికి కేంద్రంగా మార్చాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లో జరిగినట్లుగా ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నమ్మి క్యాష్ ఇస్తే.. రివర్స్‌లో సైబర్ కేసుతో వేధింపులు

- సట్టు రామలింగయ్య ముఠాపై బాధితుడు బుడగం సత్యనారాయణ ఫిర్యాదు!

పాల్వంచ జూన్ 07 (జన సంఘర్షణ)
ఖమ్మం జిల్లా చింతకాని నివాసి సట్టు రామలింగయ్య ముఠా చేతిలో మోసపోయిన రాజాపురం గ్రామానికి చెందిన బుడగం సత్యనారాయణ ఈరోజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో న్యాయం కోసం ఫిర్యాదు చేశారు. ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించి, దానికి బదులుగా సత్యనారాయణ దగ్గర నగదు (క్యాష్) తీసుకున్న ఈ ముఠా... ఆ తర్వాత తమ వంకర బుద్ధిని చూపించింది. ఏ తప్పు చేయని సత్యనారాయణ అకౌంట్ నుంచే తమకు డబ్బులు పోయాయంటూ రివర్స్‌లో సైబర్ క్రైమ్ కేసు పెట్టించి, ఆయన బ్యాంకు ఖాతా నిలిచిపోయేలా (ఫ్రీజ్) చేశారు. తద్వారా సత్యనారాయణను తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ వేధింపులకు తెగబడ్డారు. ఈ దారుణమైన సైబర్ బ్లాక్‌మెయిలింగ్‌పై బాధితుడు బుడగం సత్యనారాయణ (సెల్: 9010081368) ఈరోజు ఉదయం పాల్వంచ గ్రామీణ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. కిన్నెరసాని పంచాయతీ పరిధిలోని రాజాపురం గ్రామంలో నివసించే సత్యనారాయణ, నమ్మి సహాయం చేయబోతే ఈ ముఠా తనను ఎలా నిలువునా ముంచిందో పోలీసులకు వివరించారు. తన బ్యాంకు ఖాతాను నిలిపివేయించి తన వ్యాపార, వ్యక్తిగత లావాదేవీలను దెబ్బతీసిన సట్టు రామలింగయ్య అండ్ గ్యాంగ్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# బీజేపీ కార్యకర్త డుక్రి యాద్రావ్ అమ్మ అనారోగ్యంతో మృతి

- స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ..



పోతంగల్ /జూన్ 7/(జన సంఘర్షణ)
పోతంగల్ మండలం హంగార్గ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బీజేపీ కార్యకర్త డుక్రి యాద్రావ్ అమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కోనేరు శశాంక్ తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల అధ్యక్షులు కల్లూరి హనుమండ్లు, బాన్సువాడ నియోజకవర్గం బీజేవైఎం అధ్యక్షులు మల్లెపూల రాజగౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టెపు హరిపటేల్, శక్తి కేంద్రం ఇంచార్జ్ సంజు మహారాజ్,రాజు పటేల్, ముత్యాలు రాజు, ఫాండు, గణేష్, పి. రాజు, యాద్రావ్, డి. రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హంగార్గలో నిరుపేద కుటుంబానికి చెందిన మరణించిన వారికి ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ రూ.5,000 ఆర్థిక సాయం



హంగార్గ/జూన్ 7/(జన సంఘర్షణ)
పోతంగల్ మండలం హంగార్గ గ్రామం లో నీరుపేద కుటుంబానికి చెందిన ముత్యాలు సాయిలు గభార్య ముత్యాలు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కోనేరు శశాంక్ తనవంతు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల అధ్యక్షులు కల్లూరి హనుమండ్లు, బాన్సువాడ నియోజకవర్గం బీజేవైఎం అధ్యక్షులు మల్లెపూల రాజగౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టెపు హరిపటేల్, శక్తి కేంద్రం ఇంచార్జ్ సంజు మహారాజ్, రాజు పటేల్, ముత్యాలు రాజు, ఫాండు, గణేష్, పి. రాజు, యాద్రావ్, డి. రాజు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను మద్యం సేవించిన మైకంలో నా భార్యపై తప్పుగా మాట్లాడాను

- హోంగార్డు సంచలన వ్యాఖ్యలు



రుద్రూర్: జూన్ 07( జన సంఘర్షణ)
నిజాంబాద్ జిల్లా రుద్రూర్ మండలం నేను మద్యం సేవించిన మైకంలో ఎస్సైగా పనిచేస్తున్న అధికారిపై నా భార్యకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుగా మాట్లాడానని ఓ హోంగార్డు చేసిన ఆరోపణలు వాస్తవం కాదని, అవస్తవమేమని వీడియోలో మాట్లాడుతు తెలిపారు. నా భార్య చాలా మంచిది. ఎస్సైకు నా భార్యకు ఎలాంటి అక్రమంగా సంబంధం లేదు.. నేను నా భార్యపై అనుమానంతోనే తాగిన మైకంలో అలా తప్పుగా మాట్లాడాను అంతే. నేను నిన్న వీడియోలో చెప్పిన మాటలు అన్నీ తప్పుడు మాటలేనని హోం గార్డు ఒప్పుకున్నాడు. ఈ సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హోం గార్డు భార్య మాట్లాడుతూ.. నాకు నా భర్తకు చాలా రోజుల నుంచి గొడవలు జరుగుతూనే ఉన్నాయని, నన్ను తరచూ వేధిస్తూ ఉండేవాడని, నాపై ఎప్పుడు అనుమానంతోనే ఉండేవాడని, అదేవిధంగా ఎస్సైతో అక్రమ సంబంధం అంటగట్టారని ఆమె తెలిపారు. ఇవన్నీ వాస్తవాలు కాదని అవస్తవాలేనని, నా భర్త తాగిన మైకంలో తప్పుగా ప్రవర్తిస్తాడని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా కొన్ని ఛానెల్ లో వాస్తవాలు తెలుసుకోకుండా నాపై తప్పుడు ప్రచారాలు చేశారని, వాస్తవాలు తెలుసుకొని వార్తలు వ్రాయాలని ఆమె పేర్కొన్నారు.

# నీట్ పరీక్షల సందర్భంగా సెక్షన్ 163 అమలు: పోలీస్ కమిషనర్




నిజామాబాద్,జూన్ 7( జన సంఘర్షణ ):
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22 నుంచి 30 వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. జిల్లాలోని అర్సపల్లిలో ఉన్న ఏవీ ఎంటర్‌ప్రైజెస్, మల్లారంలో ఉన్న ఆయేషా కాలేజీ పరీక్షా కేంద్రాలుగా గుర్తించబడినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో నిర్వహించబడతాయి. పరీక్షల భద్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సీఆర్‌పీసీ) అమలులో ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈ మేరకు కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. అలాగే పరీక్షల సజావు నిర్వహణ కోసం జూన్ 23 నుంచి 30 వరకు పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేయాలని సంబంధిత యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
08 జూన్ 2026

# "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్‌ను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్
- నిరుద్యోగులకు వరం "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్": సద్వినియోగం చేసుకోవాలన్న బానోత్ హరిప్రియ నాయక్
- ఈ నెల 8న కొత్తగూడెంలో ఉచిత పోటీ పరీక్షల యాప్ లాంచ్:

ఇల్లందు జూన్ 07 (జన సంఘర్షణ)

కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 8న జరగనున్న "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను రూపొందించారు. కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చక్రవర్తి ఈ క్లాస్‌రూం భాగస్వామ్యంతో ఈ ప్రత్యేకమైన యాప్ సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నాణ్యమైన కోర్సులు, ఉచిత స్టడీ మెటీరియల్ అందించడానికి ఈ యాప్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని బానోత్ హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు. ఈ యాప్ ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, కోర్సులు పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమని బానోత్ హరిప్రియ నాయక్ కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కోచింగ్ తీసుకోలేకపోతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ ఉచిత శిక్షణ ఎంతో మేలు చేస్తుందని ఆమె తెలిపారు. ఈ నెల 8వ తేదీ (సోమవారం) ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో నిర్వహించనున్న "రాకేష్ రెడ్డి ఈ లాంచెస్ అవేర్‌నెస్ ప్రోగ్రాం భాగస్వామ్యంతో" అవగాహన సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. యువత సమయాన్ని వృథా చేయకుండా, యాప్ ద్వారా అందించే




ప్రణాళికాబద్ధమైన విద్యా విధానాన్ని అలవర్చుకోవాలని బానోత్ హరిప్రియ నాయక్ సూచించారు. నియోజకవర్గంలోని యువత ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే తమ ప్రధాన ఆకాంక్ష అని, ఉద్యోగ సాధన దిశగా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యాప్ లాంచ్, అవగాహన సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 96760 16807 నంబర్‌లో సంప్రదించవచ్చని బానోత్ హరిప్రియ నాయక్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. యువత భవితకు బాటలు వేసే ఈ మహత్తర కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు.

# ఆర్‌సి పేట గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ పర్యటన..

- ప్రజా సమస్యల గుర్తింపే లక్ష్యం

టేకులపల్లి జూన్ 07 (జన సంఘర్షణ)

ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోరం సురేందర్ ఆర్‌సీ పేట గ్రామ పంచాయతీలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ స్థానిక ప్రజల జీవన పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, మౌలిక సదుపాయాల సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా గ్రామస్థులతో ప్రత్యేకంగా సమావేశమైన కోరం సురేందర్, వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, స్లాబ్ కల్వర్టుల ఏర్పాటు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజలు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలపై కోరం సురేందర్ సానుకూలంగా స్పందించారు. =జ పేట గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళతానని, సంబంధిత ప్రభుత్వ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి నిధుల మంజూరుతో పాటు సమస్యల త్వరితగతిన పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గ్రామస్థులకు గట్టి హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూస్తామని కోరం సురేందర్ స్పష్టం చేశారు. నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడతారని ఈ సందర్భంగా ఆయన



భరోసా ఇచ్చారు. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు గారు, స్థానిక సర్పంచ్, స్థానిక ముఖ్య నాయకులు, అలాగే మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య దర్శనం ముగించుకుని వస్తుండగా ఘోర ప్రమాదం..

- తృటిలో తప్పిన ప్రాణాపాయం!




భద్రాచలం జూన్ 07 (జన సంఘర్షణ)

నిర్మల్ జిల్లాకు చెందిన శ్రీరామ భక్తులు ఆదివారం భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాముల వారి దర్శనం ముగించుకొని సంతోషంగా తమ స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే, వారు ప్రయాణిస్తున్న వాహనం మొండికుంట పరిధిలోని పెట్రోల్ బంక్ సమీపానికి చేరుకోగానే ఒక్కసారిగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ హఠాత్పరిణామంతో వాహనంలో ఉన్న భక్తులంతా తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ప్రమాదం జరిగిన తీవ్రతకు వాహనం దెబ్బతిన్నప్పటికీ, భగవంతుడి కృప వల్ల పెద్ద ప్రమాదమే తప్పింది. వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులందరూ అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతోనే ప్రాణాపాయం నుండి సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి బాధితులకు అండగా నిలిచారు. రోడ్డు ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన భక్తులకు ప్రాథమిక చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# బోర్లం గ్రామ మజీద్ కమిటీ మాజీ సదర్ సయ్యద్ అహ్మద్ కుమారుడు సయ్యద్ నీసార్ వివాహం కలవడం జరిగింది

- శ్రావణి దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

బాన్సువాడ/జూన్ 7/(జన సంఘర్షణ)



బీర్కూర్ మండలంలో మైనార్టీ ఫంక్షన్ హాల్లో బోర్లం గ్రామ మజీద్ కమిటీ మాజీ సదర్ సయ్యద్ అహ్మద్ కుమారుడు సయ్యద్ నీసార్ వివాహం బీర్కూర్ మండలంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది కార్యక్రమానికి బోర్లం గ్రామమాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ మహబూబ్ గ్రామ మైనార్టీ పెద్దలు షంషేర్ ఖాన్ అయూబ్, బాబుఖాన్, అమీద్ భాయ్, ఆరిఫ్ ఖాన్, మాజీ వార్డ్ సభ్యులు అర్షద్ ఖాన్, గ్రామ ప్రజలు మైనార్టీ సోదరులు, (కే జి ఎఫ్ )యూత్ సభ్యులు, బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ.. మళ్లీ ఒక్కటైన 'నలంద' మిత్రబృందం!



కోటగిరి, /జూన్ 07,/(జన సంఘర్షణ )

16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కోటగిరి మండల కేంద్రంలోని నలంద హైస్కూల్‌కు చెందిన 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి చేరుకొని ఆత్మీయంగా కలుసుకున్నారు. కాలం ఎంత వేగంగా పరిగెత్తినా పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలు చెక్కుచెదరవని నిరూపిస్తూ, ఎంతో కాలంగా దూరంగా ఉన్న మిత్రులందరూ ఒకచోట చేరిన వేళ ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి అల్లరిని, టీచర్ల దగ్గర తిట్లు తిన్న సందర్భాలను, తరగతి గదిలో చేసిన చిలిపి పనులను నెమరువేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న ప్రతి ఒక్కరూ తాము ప్రస్తుతం ఏయే రంగాల్లో స్థిరపడ్డామో, జీవిత ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, తాము ఈరోజు ఈ స్థితిలో ఉండటానికి వారి మార్గనిర్దేశనమే కారణమని కృతజ్ఞతా భావాన్ని చాటుకున్నారు. కేవలం కబుర్లు మాత్రమే ఆనాటి స్కూల్ రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. జీవితంలో ఎంత బిజీగా ఉన్నా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మనసుకి ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని. 16 ఏళ్ల విరామం తర్వాత కూడా తమ స్నేహబంధం ఏమాత్రం తగ్గలేదని, భవిష్యత్తులో కూడా ఇలాగే క్రమ తప్పకుండా కలుసుకోవాలని తీర్మానించుకుంటూ, ఈ కార్యక్రమం ద్వారా మనుషుల మధ్య ఉండాల్సిన అనుబంధం విలువను మరోసారి చాటిచెప్పారు.

# బీర్కూర్‌లో సైబర్ మోసం.. రూ.95,100 నష్టం

- బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ మజార్

బీర్కూర్/జూన్ 7/(జన సంఘర్షణ)

సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ.95,100 నగదును కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఫోన్కు వచ్చిన ఆర్టీవో యాప్ లింక్ను నమ్మి క్లిక్ చేయడంతో సైబర్ నేరగాళ్లు అతని బ్యాంకు ఖాతాలో నుంచి ఆరు విడతల్లో మొత్తం రూ.95,100ను ఖాతా నుంచి అక్రమంగా బదిలీ చేసి కాజేశారు. డబ్బులు ఖాతా నుంచి మాయమైనట్లు గుర్తించిన బాధితుడు వెంటనే బీర్కూర్ పోలీసులకు ఆశ్రయించాడు.




# నీ సామాజిక వర్గానికి...నీవే నాయకుడివి కావాలి !!



మారుతున్న కాలానుగుణంగా

రాజకీయం అనే రంగుల రాట్నాన్ని, రాజకీయ వైభవాన్నీ, పుణికిపుచ్చుకుని అన్ని సామాజిక వర్గాలపై తన ప్రభావాన్ని చూపుతుంది అనడం అతిశయోక్తి కాదు.

ఈ నేపథ్యంలో...

ముఖ్యంగా మన వాడబలిజ సామాజిక వర్గం అన్ని రహదారులను పర్యవేక్షించి ముందు చూపుతో...

రాజకీయంగా,సామాజికంగా సానుకూలత పరిస్థితులను అంచానా వేస్తూ... గెలుపే పరమావధిగా భావించి "గెలుపుగుర్రాల" పోరులో

నిబద్ధుడవై నీవు నిలవగలిగి ననాడు "గెలుపు" నీ ముందు కొచ్చి సాక్షాత్కరిస్తుంది.

సోదరా... ఎవడూ... మనకంటే గొప్పవాడేమీ కాదు.

మనం తలచుకుంటే సాధించి తీరుతాం.

మన సామాజిక వర్గానికి మనమే రాజకీయ నాయకులం కాగలగాలి!

ఇతర సామాజికవర్గాల్లో..

నాయకులు కాగలుతున్నా రంటే, వారిచుట్టూ ఉన్న శక్తులన్నింటినీ కూడగట్టుకుని కులభలంతో రాజకీయ "అంకుశాన్ని" చేతబట్టి అధికారాన్ని చెలాయిస్తు న్నారు.

వాళ్ళు చేయగలిగింది మన మెందుకు చేయలేం! చేస్తాం....!!

ఇప్పటికైనా...నిరంకుసత్వా న్ని వదలి, నే నున్నాను

అంటూ..ముందుకు రండి!

మిమ్మల్ని అభిమానిస్తున్న జనానికి అభయ మివ్వండి! మీపై నమ్మకం కలిగించండి! ఆత్మస్థైర్యాన్ని... కలిగుండి, కులమే పరమా వదిగా భావించి, కుల దేవతలను సాక్షాత్కరించి ప్రమాణం చేయండి!!

ఆ దేవతల అనుగ్రహం మిమ్మల్ని అధినాయకునిగా

చేస్తుంది ఇది నిజం! ముమ్మాటికీ... జగమెరిగిన సత్యం!!

నీతి, నిబద్ధతలతో...

నిలవగలిగిన నాడు నిన్ను ఏదీ, ఏ శక్తి నీ ముందు నిలవడం కష్టతరం!

మీరు రాజకీయంగా ఏ పార్టీ కానివ్వండి మీ సామాజిక వర్గ బలంతో మీరే నాయకుడు కాగలగాలి.

రాజకీయంగా...మీ ఎదుగు దల కుల ఉనికి కీ, విశిష్టతకు

ఐక్యతకూ... గొప్ప మనోధైర్యాన్ని ఇస్తుంది.

ఒక్కసారి..ఆలోచన చేయండి!

ఎవరి వెనకాలో..తిరిగి

వారి మోచేతి నీళ్ళుత్రాగుతూ వారికి బానిసగా మెలిగేకంటే,

నీ కులానికి దగ్గరై నీ కులానికి సేవకుడిగా నిలవగలిగితే,ఆ

కులమే నిన్ను అందల మెక్కి స్తాది.. ఆకులమే నీకు నీరాజనాలు పలుకుతుంది.

కుల బలం చాలా గొప్పది!

కుల పూర్వీకులు, మన ప్రజా నాయకులు, ఏ రీతిలో... రాజకీయ నాయకులుగా ఉద్ధండులు కాగలిగారో.. ఒక్కసారి చరిత్ర పుటలను తిరగవేస్తే...తెలుస్తుంది.

ముఖ్యంగా...

ప్రజలు అమాయకులు కారు

అనుక్షణం నాయకుల మనోభావాలను పసిగడు తూనే..ఉంటారు.

నాయకుడిగా దగాకోరు

పనులు చేసి డబ్బు సంపాదించడం కంటే, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకు నీ నాయకుడిగా నీవు మంచి పనులు చేసి నీవు గొప్ప నాయకుడిగా వెలుగొందుతూ గొప్పవాడివి కావచ్చు!

నిజం మరచి నిద్రపోవద్దు!

నిజమెరిగి నిజాయితీగా మెలగండి!!

మనిషి జీవితం నిరాశా,నిస్పృహలతో...

మగ్గిన, నింపైన నీల కుండీ లాంటిది!!

మనిషి ఆశా...జీవి!

విరాశా...వాది కాకూడదు

నిరాశా...అన్నది

తనకు తాను బ్రతక లేక ముందుకు పోలేక చంపేస్తుంది!

ఆశ...అన్నది తను జీవించడాని

ముందుకు అడుగు వేసేందుకు ఆస్కారాన్ని చూపుతుంది!!

ఆశ కంటే ఆశయం గొప్పది!

ఆశయం ఉన్నప్పుడు

సాధించగలగడం గొప్ప విషయమేమీ...కాదు

పట్టుదల ఉంటే, చేతకాలేని దంటూ...ఏమీ...లేదు!

వాడబలిజ కులంలో...

రాజకీయ పురోభివృద్ధి పునఃరావృతమయ్యేందుకు

ప్రతీ ఒక్కరూ..రాజకీయ చైతన్యంతో..నీ కులానికి

బాసటగా...నిలచి పంచాయితీ,మండల,జిల్లా,రాష్ట్రాల స్థాయిల్లో మీ యొక్క రాజకీయ ఉనికిని,ఏమ్మెల్యే ,ఎంపీ ఎంపీపీ, జడ్పీటీసీ వినికిడి నీ చాటుకో గలరని సదా ఆశిస్తూ....

ఇది జగమేరిన సత్యం కృషితో..నాస్తి దుర్భిక్షం!!

**మీ**
**మిత్రులు**
**శ్రేయోభిలాషి:**
**మైలపల్లి నాగరాజు**
**99668 76796**
**వాడబలిజ సింహగర్జన కమిటీ విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్.**

# అవినీతి అధికారి.. రూ.6వేలతో మొదలై కోటీశ్వరుడిగా!

ఒడిశా/జూన్ 7/(జన సంఘర్షణ)



6వేల శాలరీతో కెరీర్ను ఆరంభించిన ఓ ఇంజినీరు కోటీశ్వరుదయ్యాడు. కానీ ఇదంతా కష్టపడి సాధించింది కాదు. అవినీతికి సొమ్ము. అతడే ఒడిశాకు చెందిన ఐటీడీఏ ఏఈఈ బైకుంఠనాథ్ బెహెరా. అక్రమాస్తుల ఆరోపణలతో విజిలెన్స్ అధికారులు సోదాలు చేపట్టగా బ్యాంక్ లాకర్లలో రూ.2కోట్ల విలువైన రూ.500 నోట్ల కట్టలు, వివిధ ప్రాంతాల్లో 5 బిల్డింగ్లు, 13 ప్లాట్లు ఉన్నట్లు తేలింది. బంగారం, ఇతర పెట్టుబడులపై లెక్కింపు కొనసాగుతోంది.

## కాణిపాకంనిత్యఅన్నదానానికి 1.00.116/వివరాలు



కాణిపాకం మే7 జనసంఘర్షణ

చిత్తూరు గిరింపేటకు చెందిన చంద్రశేఖర్ నాయుడు కుటుంబ సభ్యులు ఆదివారం కాణిపాకం దేవస్థానం నిత్య అన్నదానానిక 1,00,116/-రూపాయల చెక్కును అందించారు. వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమాంబాపురం అమ్మవారి సేవలో వైసిపి ఇన్చార్జి కృపా లక్ష్మి



జనసంఘర్షణ

కార్వేటినగరం మండలం గంగమంబాపురం గ్రామంలో అమ్మవారి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కృపా లక్ష్మి పాల్గొన్నారు కృపా లక్ష్మికి వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సతీష్ ఆధ్వర్యంలో. టపాకాయలు బాణాసంచాలతో, మంగళ వాయిద్యాలతో... పూల వర్షాలతో.. అడుగడుగునా నీరాజనంతో స్వాగతం పలికారు. దీంతో గంగమాంబాపురంలో ఒక పండగ వాతావరణం నెలకొంది. అమ్మవారికి కృపా లక్ష్మి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో అమ్మవారి ఆశీస్సులతో గ్రామాలకు మంచి రోజులు రాబోతున్నాయని... ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు సతీష్, రామిరెడ్డి, మురాజ్, నరేష్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ ప్రకాష్, జిల్లా బూత్ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప తదితరు నేతలు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ మీటింగ్‌లో పిఆర్సీ ఊసే ఎత్తని పాలకమండలి


- నల్ల దుస్తులతో నిరసన తెలిపిన బ్యాంకు ఉద్యోగులు...
- అర్ధాంతరంగా మహాసభ వాయిదా

తిరుపతి జూన్ 7 జనసంఘర్షణ:




తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు పి ఆర్ సి తో కూడిన జీతాలు కోసం 74 రోజులుగా రోడ్డు ఎక్కి వివిధ రకాలుగా నిరసనలు చేపడుతున్న బ్యాంకు పాలకవర్గం కనికరించడం లేదు. ఆదివారం కోపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి అధ్యక్షతన పాలకమండలి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో బ్యాంకు ఉద్యోగుల పిఆర్సి గురించి ప్రస్తావించకపోవడం తో బ్యాంకు ఉద్యోగులలో ఆందోళన నిరుత్సాహం ఏర్పడింది. ఈ క్రమంలో పి ఆర్ సి గురించి బ్యాంకు పాలకవర్గం ప్రస్తావించకపోవడంతో ఉద్యోగులంతా నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. బ్యాంకు కస్టమర్లు డివిడెంట్, బ్యాంకు ఉద్యోగుల పిఆర్సి గురించి పాలకవర్గాన్ని జనరల్ బాడీ సమావేశంలో నిలదీశారు. అయితే పాలకవర్గం దాటవేసే సమాధానం చెప్పి తమ చేతుల్లో ఏమీ లేదని అంటూ సమావేశాన్ని అర్ధాంతరంగా వాయిదా వేసి అక్కడ నుంచి జారుకున్నారు. కస్టమర్లు డివిడెంట్ ఫండ్ కోసం గతంలో పలుమార్లు పాలకవర్గాన్ని విన్నవించినప్పటికీ పట్టించుకోలేదు. జనరల్ బాడీ సమావేశం లో కస్టమర్లే బ్యాంకు అభివృద్ధికి పాటుపడుతున్న ఉద్యోగుల జీతభత్యాల గురించి ప్రస్తావిచ్చినప్పటికీ నిర్లక్ష్యపు ధోరణితో వెళ్లిపోయారు. గత 11 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో అప్పుల పాలయి కుటుంబాలను పోషిస్తున్నామని, తమకు రావలసిన 2015 నాటి పిఆర్సి తో కూడిన జీతాల కోసం పలుమార్లు బ్యాంకు పాలకవర్గాన్ని కోరినప్పటికీ పట్టించుకోకపోవడం దారుణం అని వాపోయారు. ఇలాంటి పాలకవర్గం ఉన్న లేనట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పిఆర్సి తో కూడిన జీతాలు ఇచ్చేంతవరకు నిరసనలు ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు.

## పుంగనూరు నియోజకవర్గం దుర్గం కొండ నందు యోగా కార్యక్రమము



సోమల, జూన్ 7 (జనసంఘర్షణ ):

యోగ వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా అన్నమయ్య జిల్లా నుండి విశిష్ట యోగ వారి ఆధ్వర్యంలో పెద్ద ఉప్పరపల్లి దగ్గర ఉన్న దుర్గం కొండ నందు యోగా కార్యక్రమము మరియు ట్రక్కింగ్ కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది. యోగ ముద్రలు ఏ విధంగా ఆచరించవలెను తెలిపి ఆ ముద్రలు వేసిన ఆరోగ్య ఫలితాలు ఏ విధంగా ఉంటాయో మదనపల్లి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు విశిష్ట యోగ గురూజీ పాల్ బ్రహ్మ కుమార్ , జిల్లా అధ్యక్షులు పొన్నగంటి ఓం ప్రకాష్ తెలియజేశారు.

# ఘనంగా దుర్యోధన వధ

జనసంఘర్షణ

ఎస్ ఆర్ పురం మండలం చిల్లమాకులపల్లి దుర్యోధన వధ ఘట్టం రక్తి కట్టించింది. ఆదివారం ఎస్ఆర్ పురంమండలంలోని చిల్లమాకులపల్లి మహాభారత యజ్ఞ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆదివారం దుర్యోధన వద సందర్భంగా భీముడు దుర్యోధనుడు భయపడి గంగమడుగులో దాక్కుంటాడు శ్రీకృష్ణుడు సహాయంతో గంగమడుగులో దాక్కున్న దుర్యోధనుని బయటకు తీసుకువచ్చి భీముడు దుర్యోధనుడిని వధిస్తాడు వీరిద్దరి మధ్య యుద్ధ సన్నివేశంలో పాడిన పాటలో ఆసక్తికరంగా ఆకట్టుకుంది దుర్యోధన ఘట్టానికి ముదికుప్పం మాజీ సర్పంచ్ శీనయ్య ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ దుర్యోధన వద ఘట్టానికి ముద్దికుప్పం సర్పంచ్ మాజీ సర్పంచ్ శినయ్య సుమారు 70 వేల రూపాయల టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు

**భక్తిశ్రద్ధలతో కంకణదారులు అగ్నిగుండ ప్రవేశం..**

మహాభారతం ఉత్సవాల్లో భాగంగా దుర్యోధన వధ ఘట్టం అనంతరం,పాండవుల పట్టాభిషేకం జరిగింది. అనంతరం కంకణదారులు ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో అమ్మవారికి అగ్నిగుండ ప్రవేశం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహికులు అన్న ప్రసాదం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నారాయణరెడ్డి, గురుస్వామి రెడ్డి,దేవేంద్ర రెడ్డి, లోకనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,ఆనంద్ బుల్లెట్ సురేష్ బాబు చంద్రశేఖర్ రాజు, ఇంకా తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డిజిటల్ మహిళా సంఘం వేదిక



తిరుపతి, జూన్ 7 జనసంఘర్షణ :

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు డిజిటల్ మహిళా సంఘం వేదిక కాబోతోందని టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ తెలిపారు. ఆదివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో డి ఎం ఎస్ ధన్విత సూపర్ బజార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు శాంతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, భవిష్యత్తులో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నారన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డిజిటల్ మహిళా సంఘం నేతృత్వంలోని డీఎంఎస్ తన్విత బజార్ వేదిక కావడం శుభపరిణామం అని చెప్పారు. డిజిటల్ మహిళా సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ ఆశ్లేష ఈదల మార్గదర్శకత్వంలో తిరుపతి సంఘం అధ్యక్షురాలు పుష్పాంజలి కొత్తపల్లి, ప్రధాన కార్యదర్శి హేమ ప్రియ చామర్తి, గాయత్రి, ట్రైనింగ్ ఆఫీసర్ పవిత్ర సమన్వయం చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో 30 స్టాల్స్ ను మహిళా పారిశ్రామికవేత్తలు, కోచ్ లు , సైకాలజిస్టులు డిజిటల్ మార్కెటర్లు రియల్ ఎస్టేట్ ఫైనాన్షియల్ రంగాలకు చెందిన మహిళలు పాల్గొని తమ సలహాలు సూచనలను ఇవ్వడంతో పాటు మహిళలు ఆర్థికంగా పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందేందుకు ఇది ఒక పెద్ద వేదిక అని పేర్కొన్నారు. హ్యాండ్ మేడ్ జ్యువెలరీ జ్యూట్ బ్యాగులు ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు వస్త్రాలు హస్తకళ వస్తువులు గృహాలంకరణ వస్తువులు ఇంటి తయారీ ఆహార పదార్థాలను ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆసక్తి కలిగిన వారికి విక్రయాలు జరిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ఎవరైనా వ్యాపార రంగంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సందేహాలు, సూచనలు సలహాలు కావాలంటే 7659012246,6305173463 నెంబర్లలో సంప్రదించాలని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

## నెల్లిపట్లలో ఘనంగా శ్రీ పెద్దపులి గంగమ్మ జాతర



బైరెడ్డిపల్లి, జూన్7 జనసంఘర్షణ

బైరెడ్డిపల్లి మండలం లోని నెల్లి గ్రామంలో శనివారం రాత్రి గ్రామ దేవత శ్రీ పెద్దపులి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శిరస్సు ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది గ్రామ పురవీధుల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు వాయిద్యాలు,మంగళ వాయిద్యాలు,భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. భక్తులు అమ్మవారికి మంగళహారతులు పట్టారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామ సంతగేటు వద్ద ప్రతిష్టించారు. మండలంనుంది కాక,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పొంగళ్ళు చేపట్టి నైవైద్యము గా భక్తి శ్రద్ధలతో సమర్పించారు. మొక్కుబడులు చెల్లించు కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టి.డి.పి.అధ్యక్షుడు కిషోర్ గౌడు,ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి,పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భువన చంద్ర గౌడు,స్థానిక ,మండల నాయకులు పాల్గొన్నారు.నిర్వాహకులు కిషోర్ గౌడుకు,వారి బృందంకు స్వాగతం పలికి సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



కాణిపాకం జూన్7 (జనసంఘర్షణ)

కాణిపాకం దేవస్థానంలో రోజురోజుకీ భక్తుల రద్దీ పెరుగుతున్నది గత వారం రోజులుగా రద్దీ పెరుగుతూనే ఉంది స్వామి వారి దర్శనానికి గంటల సమయంపడుతుంది. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లలో మజ్జిగ.కూలింగ్ వాటర్. అల్పాహారం అందిస్తున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 44మందికి వైద్య పరీక్షలు

- ఆపరేషన్లకు 12 మంది ఎంపిక

బైరెడ్డిపల్లి, జూన్7 జనసంఘర్షణ

బైరెడ్డిపల్లి జడ్.పి.ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం స్థానిక మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 44 మందికి కుప్పం పి.ఈ.ఎస్.ఆసుపత్రి వైద్య బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించి వీరిలో 8 మంది ఆపరేషన్లకు ఎంపిక అయినట్లు మహతి పి. సిబ్బంది మునెప్ప,శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఈడిగ.అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బహుమతులు



బంగారుపాలెం జూన్ 7 జనసంఘర్షణ

బంగారుపాలెం మండల కేంద్రంలోని శ్రీ వజ్రాలపురం లో స్థాపించి న కేఎంటి క్రికెట్ స్టేడియం లో నిర్వహించిన టి20 క్రికెట్ టోర్నమెంట్ లో20 టీం లు పాల్గొనగా మొదట విజేతగా తగ్గువారిపల్లికి చెందిన వంశీ టీం ప్రథమ బహుమతి సాధించి రూపాయలు 17000 మరియు మెమెంటో బొమ్మాయిపల్లి శ్రీ పోతులూరి వీరబ్రహ్మ స్వామి దేవస్థానం ధర్మకర్తలు కోటపాటి పట్టాభి, మునిస్వామి, నారాయణస్వామి విరాళంగా అందజేశారు. రెండవ బహుమతి కచే టీ వారి పల్లె కెప్టెన్ రాజేష్ టీంకు రూపాయలు 7000 బెంగుళూరు అన్నపూర్ణ ట్రేడర్స్ విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిత్తూరు పార్లమెంట్ టిడిపి ఈడిగ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజుగౌడ్ పాల్గొనిబహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కె ఎం టి స్టేడియం వ్యవస్థాపకులు కోటపాటి తులసి మహాలక్ష్మి పునీత్, నిరంత్ పాల్గొన్నారు.

## వీరంపల్లిలో పోలీసుల అవగాహన సదస్సు

- నేరాల నియంత్రణపై ప్రజలకు దిశానిర్దేశం

మనుబోలు. 7.6.2026 జనసంఘర్షణ



మండలంలోని వీరంపల్లి గ్రామంలో షెడ్యూల్ ప్రకారం పోలీసులు (కమ్యూనిటీ అవేర్‌నెస్ అండ్ సేఫ్టీ అవుట్‌రీచ్) కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు సీఐ గుత్తి వెంకట్రావు, మనుబోలు ఎస్ఐ యం. శివ రాకేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రధానంగా క్ష్మీ గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, హెల్మెట్ ధరించడం వంటి జాగ్రత్తల గురించి తెలియజేశారు. దొంగతనాలు, ఇతర ఆస్తీ సంబంధిత నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సూచించారు.

# వ్యక్తి ఆత్మహత్య.. 10 మంది అరెస్ట్

ధర్పల్లి/జూన్ 7/(జన సంఘర్షణ)




ధర్పల్లి మండలం గోవిందపల్లిలో శనివారం కుంట గంగాధర్ (42) ఆత్మహత్యకు చేసుకున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందుకు కారకులైన అదే గ్రామానికి చెందిన 10 మందిని అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరు పరచినట్లు ధర్పల్లి ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. కోర్టు వారికి రిమాండ్ విధించిందని చెప్పారు.

# శ్రీ పోలేరమ్మకు మొక్కులు

- కర్ర సాము హైలెట్.

మనుబోలు,7.6.2026(జన సంఘర్షణ))



మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధి లో వెలసిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం ఆదివారంకొన్ని కుటుంబాలు మొక్కులు చెలించిన తీరు ఆకట్టుకుంది. ఏకలవ్య కాలనీ నుండి తప్పెట్లు తాళాలతో పోలేరమ్మ గుడి కి రెండు కుటుంబాల వచ్చి మొక్కులు చెల్లించారు.

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజాభిషేకాలు**

ప్రత్యేక పూజలు చేసారు పూజారి గాంధళ్ల శీనయ్య అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం పసుపు, కుంకుమలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి, భక్తిపూర్వకంగా కుంకుమార్చనలు జరిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు పాల్గొని, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నాగులూరు మధు - కృష్ణమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించి, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో కర్ర సాము భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కౌశల్యంతో నిర్వహించిన ఈ ప్రదర్శనను చూసి భక్తులు పులకించిపోయారు. అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది.

# ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలి

- యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పొందవచ్చును
- జాయింట్ కలెక్టర్ ఏ . రాజేంద్రన్
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు,జూన్ 07((జన సంఘర్షణ))






యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ ఏ . రాజేంద్రన్ పేర్కొన్నారు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం చిత్తూరులో యోగాంధ్ర సన్నహాక ర్యాలీఅంతర్జాతీయ యోగా దినోత్సవం ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం చిత్తూరు నగర పాలక సంస్థ నుండి గాంధీ సర్కిల్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జెండా ఊపి ప్రారంభించారు. నగరపాలక సంస్థ నుండి రైల్వే వంతెన మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ సర్కిల్ వద్ద యోగాంధ్ర ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రానున్న 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గ్రామ/ వార్డు సచివాలయం పరిధిలో యోగా శిక్షణ కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనీలను గుర్తించడం జరిగిందని, వీరి ద్వారా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామ/ వార్డు సచివాలయం పరిధిలోనూ యోగా ట్రైనర్ల ద్వారా స్థానిక ప్రజలకు యోగా పైశిక్షణ ఇస్తామన్నారు. ఈనెల 9న వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని, ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కాణిపాకం, పులిగుండు వద్ద థీమాటిక్ యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరు.. ప్రతిరోజు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు యోగా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా "ఆరోగ్య చిత్తూరు యోగా చిత్తూరు"గా తీర్చిదిద్దాలనిపిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడుపదుల వయసులోనూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా నే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో సుబ్బరాజు, నాన్ కేడర్ ఎస్పీ ఎస్.ఆర్ రాజశేఖర్ రాజు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డీఎం హెచ్ఓ నాగ శశి భూషణ్ రెడ్డి, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఎంహెచ్వో డా.లోకేష్, మాజీ మేయర్ అముద, రాజేష్ కుమార్ రెడ్డి, అట్లూరి శ్రీనివాసులు, నరేష్, నగరపాలక అధికారులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆకలి కేకలు

- మూడు మాసాలుగా అందని జీతాలు ...
- సత్యవేడు మేజర్ పంచాయతీలో ఇది సంగతి

సత్యవేడు జూన్ 07 (జన సంఘర్షణ) :

సత్యవేడు మేజర్ పంచాయతీ పరిధిలో నెలసరి జీతాలు అందకపోవడంతో అప్పులతో తమ కుటుంబాలను నెట్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని పారిశుద్ధ కార్మికులు, ఇతర ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు లేని విధంగా జీతాల గురించి పట్టించుకునే వారు లేరని ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిత్యవసర వస్తువులు, స్థానికంగా చేసిన అప్పులు ఎలా చెల్లించాలో తెలియక వారు ఇబ్బందులకు గురవుతున్నారు త్వరలోనే పాఠశాలలు ప్రారంభం కానుంది తమ పిల్లల చదువులు కూడా ఎలా సాగించాలో అర్థం కాక వారు తలలు పట్టుకుంటున్నారు తమ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రతిరోజు పారిశుధ్యమును చెక్కదిద్దే కార్మికులకు వేతనాలు అందించకపోవడం చాలా బాధించే అంశంగా ఉందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు లేని విధంగా ఈ పంచాయతీ పరిధిలో ఇతర ప్రాంతాల నుంచి సిబ్బందిని దిగుమతి చేసుకొని స్థానికుల నుంచి ఇంటి పన్ను, మంచినీటి పన్ను, గ్రంథాలయపు పన్నులు ముక్కు పిండి వసూలు చేశారు దాదాపు 85% పైగా పన్ను వసూలు చేశారనే ప్రకటన కూడా అధికారుల నుంచి వచ్చింది అయితే మూడు మాసాలుగా కార్మికులకు వేతనాలు అందించలేని పరిస్థితిలో ప్రస్తుత పంచాయతీ ప్రత్యేక అధికారి పాలన, మేజర్ పంచాయతీ కార్యదర్శి పనితీరు ఉండటం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొత్త భవనాలకు బిల్డింగ్ అప్రూవల్ లు, నీటి కొళాయి కొత్త కనెక్షన్లు, ఎన్ఓసీలు ఇచ్చే విషయంలో పరుగులు పెట్టే పంచాయతీ కార్యదర్శి..సిబ్బందికి సక్రమంగా వేతనాలు అందించకపోవడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒక్క నెల జీతం ఆగితేనే... ఆ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉంటుంది.. ఏకంగా మూడు మాసాలకు పైగా జీతాలు అందకపోతే దాదాపు 18 కుటుంబాల పరిస్థితి ఎలా ఉంటుందో అవగాహన చేసుకోవచ్చు . పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, కనీసం వంట గ్యాస్ పొందాలన్నా... ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు ప్రత్యేక అధికారి పాలనలోనే సిబ్బందికి జీతాలు అందలేదంటే... మిగిలిన విషయాలు.. అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయో అవగతం చేసుకోవచ్చు. ఈ కారణాలతోనే పారిశుద్ధ్య పనులు చేసేందుకు చాలామంది వెనకడుగు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది ఏదైనా సమస్యల విషయంపై ప్రశ్నిస్తే.. కార్యదర్శి తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారని, కార్యాలయంకు వివిధ పనులు పై వచ్చే వారితో నిర్లక్ష్యపు సమాధానలే వస్తున్నాయని మరికొందరు ఆరోపిస్తున్నారు



**ప్రత్యేక అధికారి జాడేది..??**

సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది సత్యవేడు మేజర్ పంచాయతీ పరిధికి స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ నియమించారు ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా ఇంతవరకు ఏ ఒక్క పనులను పరిశీలించిన దాఖలాలు లేవని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది, మంచినీటి సరఫరా చేసేవారికి జీతాలు అందకపోవడంతో వారి గురించి పట్టించుకునే దిక్కు లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే.. అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా వెనుకడుగు తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాలాన్ని వెనక్కి తిప్పిన స్నేహసమ్మేళనం.. కన్నీటి చెమ్మతో మళ్లీ కలిసిన బాల్య మిత్రులు

కేవీబీపురం- (జన సంఘర్షణ) , జూన్ 7



కాలగమనంలో ఎవరి జీవితాలు వారివైపు పరుగులు తీసినా.. బాల్యస్నేహాల బంధం మాత్రం ఎప్పటికీ చెదరదని మరోసారి నిరూపితమైంది. ఆదివారం కేవీబీపురం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు30 సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఒకరినొకరు చూసుకున్న క్షణంలోనే ఆనందం, ఆప్యాయత, అనుబంధం ఒక్కసారిగా ఉప్పొంగాయి. కొందరి కళ్లలో ఆనందబాష్పాలు మెరిశాయి. మరికొందరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరూ తమ విద్యార్థి దశలోకి వెళ్లిపోయినట్లయ్యారు. తరగతి గదులు, ఆటస్థలం, ఉపాధ్యాయుల బోధనలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలు ఒక్కొక్కటిగా జ్ఞాపకాల తెరపై కదలాడాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు ఆప్యాయ ఆలింగనాలతో పలకరించుకుంటూ కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు మాట్లాడుతూ జీవితంలో ఎన్నో విజయాలు సాధించినా పాఠశాల రోజుల ఆనందానికి సాటి మరొకటి ఉండదు. నేడు మేము సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉండడానికి ఆనాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ, విలువలు, నైతికతలే కారణం అని అన్నారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావం ఎప్పటికీ తగ్గదని పేర్కొన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు సాల్మన్, సైన్స్ ఉపాధ్యాయుడు రవీంద్రనాథ్, కేవీబీపురం ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమ శిష్యులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమలలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కా మహారాజ్ కమిటీ సభ్యులు

భద్రాచలం జూన్ 07 (జన సంఘర్షణ)



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తిరుపతికి చేరుకున్న భద్రాద్రి కా మహారాజ్ కమిటీ సభ్యులు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానాల టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తిరుమలలోని ఆయన నివాసంలో కలిసిన కమిటీ సభ్యులు చైర్మన్‌కు సాదర స్వాగతం పలికారు. ఈ మర్యాదపూర్వక భేటీలో భద్రాద్రి కా మహారాజ్ కమిటీ అధ్యక్షులు కుప్పాల సాయి వంశీ తేజ, ఉపాధ్యక్షులు బి.కే. నాయుడు, సభ్యులు శ్రీమంతుల బాలసూర్య, కుప్పాల రవితేజ, సయ్యపరెడ్డి హిమేష్ నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్‌తో పలు ఆధ్యాత్మిక విషయాలపై వారు చర్చించారు. ఈ పవిత్ర కలయికలో భాగంగా కమిటీ సభ్యులు భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవంలో విశేషంగా వినియోగించే పవిత్ర ముత్యాల తలంబ్రాలను టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడుకు భక్తిశ్రద్ధలతో అందజేశారు. భద్రాద్రి రామయ్య ప్రసాదాన్ని, తలంబ్రాలను అందుకున్న చైర్మన్ కమిటీ సభ్యులను అభినందించారు. (సోమవారం) ఉదయం భద్రాద్రి కా మహారాజ్ కమిటీ సభ్యులకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి వీఐపీ బ్రేక్ దర్శనం లభించనుంది. ఈ నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి ముందు కమిటీ సభ్యులంతా తిరుమల తిరుపతి దేవస్థాన పరిధిలో జరుగుతున్న పలు ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే ఫైరింగ్...!

- సమస్య మూలాలు తెలుసుకొని పరిష్కరించే డేరింగ్...!
- చురుకైన ఆలోచనలతో ఉత్సాహపూరితంగా
- దూసుకుపోయే తత్వం గల డ్యాషింగ్...
- శక్తివంతమైన చైతన్యంతో కూడిన అభివృద్ధికై డైనమిక్...!
- అతనే సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ !
- ఎంచుకున్న లక్ష్య చేదనలో మరో దురంధర్...!
- అత్యంత చాకచక్యం..!
- అపర చాణిక్యం...!
- జటిల సమస్యలకు చిటికలో పరిష్కారం...!
- ఓర్పు నేర్పు గల మేధావితనం...!
- కృషి వుంటే మనుషులు ఋషులవుతారు...!!
- కష్టపడే తత్వంతో తేజస్ లాంటి కలెక్టర్లు అవుతారు...!!!
- జిల్లాలో ప్రజా పాలన సక్సెస్ తో ప్రశంసల జల్లు...!
- జిల్లా ప్రజల హృదయాలలో అందమైన ఇంద్రధనస్సు హరివిల్లు...!
- గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత

సూర్యాపేట ప్రజాహోరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సూర్యాపేట జిల్లాలో చేపట్టిన ప్రజా పాలన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అత్యంత ప్రత్యేకత తో కూడిన అపర చాణిక్యుడులా వ్యవహరించి, చక చక సకాలంలో చేపట్టిన పనులు పూర్తి అయ్యేలాగా చాక చక్యంగా వ్యవహరించడంతో ప్రజాపాలన విజయవంతం కావడంతో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రశంసల జల్లు కురవడమే కాకుండా ఇతర జిల్లాలకు ఆదర్శంగా సూర్యాపేట జిల్లా నిలవడం ఒక గర్వకారణంగా చెప్పుకోవచ్చు. ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని సకాలంలో పూర్తిచేసే విధంగా వ్యవహరించే కలెక్టర్ మరో దురంధర్ సినిమాలో హీరో లాగా పట్టు వదలకుండా ఫైరింగ్ , డేరింగ్, డ్యాషింగ్, డైనమిక్ చురుకైన, శక్తివంతమైన, పదునైన, చైతన్యవంతమైన మేధావితనంతో కూడిన ఆలోచనలు, ఆచరణతో గెలి చేసే విమర్శలను తిప్పి కొడుతూ ప్రజా పాలన విజయవంతం అనే "గోల్" చేరుకున్నారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలపై ప్రత్యేక కథనం.

### సూర్యాపేట జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో

సూర్యాపేట జిల్లాలో 30 ప్రీ మెట్రిక్ ఆరు పోస్టుమెట్రిక్ హాస్టల్లో 20వ తేదీన కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లలో పరిశుభ్రంగా ఉండేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించారు. 21వ తేదీన వెల్ఫేర్ స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి హాస్టల్ బోర్డర్లకు క్విజ్, డ్రాయింగ్, పెయింటింగ్, ఎలోకుషన్, డిబేట్, గేమ్స్ కార్యక్రమాలు నిర్వహించి వారిలో ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీశారు. జిల్లాలోని 13 హాస్టల్లు ప్రభుత్వ భవనాల్లో, 23 హాస్టల్లో అద్దె భవనాల్లో ఉన్నందున వాటికి అవసరమైన చిన్నపాటి మరమ్మత్తులను ఏప్రిల్ 22న పూర్తి చేశారు. ఏప్రిల్ 23వ తేదీన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పేరెంట్ టీచర్ మీటింగులు నిర్వహించారు. ఏప్రిల్ 24 న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద సూర్యాపేట 60 ఫీట్ల రోడ్డులోని లక్ష్మీ పారామెడికల్ కళాశాలలో 96 మంది నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ప్రిపరేషన్ పై కోచింగ్, కెరీర్ గైడెన్స్ అందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం వేసవి శిబిరాలు నిర్వహించి విద్య, సాంస్కృతిక, వినోద కార్యకలాపాలు, నైపుణ్యాలు, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఎజెండాను అందించారు. ఏప్రిల్ 26వ తేదీన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు అడ్మిషన్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హాస్టల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులను ప్రేరేపించారు.

### సూర్యాపేట జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో

సూర్యాపేట జిల్లాలోని 24 ప్రభుత్వ బీసీ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లలో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. 21వ తేదీన అన్ని ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లో వెల్ఫేర్ స్టంట్ టాలెంట్ ఫెస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులలో ప్రతిభ,



సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలు 9 హాస్టల్ ప్రభుత్వ భవనాల్లో, 15 హాస్టల్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నందున చిన్నపాటి మరమ్మతులు పూర్తి చేశారు. ఏప్రిల్ 23న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పేరెంట్ టీచర్ మీటింగ్లు నిర్వహించి విద్యార్థుల క్రమశిక్షణ, ఆరోగ్య పరిస్థితులు, ఆహార నాణ్యత, హాస్టల్, పాఠశాలలో విద్యార్థుల హాజరు గురించి తల్లిదండ్రులకు మార్గ నిర్దేశం చేశారు. ఎస్సీ విభాగంలో 33 మంది, ఎస్టి విభాగంలో 17 మంది, బీసీ విభాగం లో 41 మంది, మైనార్టీ విభాగంలో ఐదుగురు మొత్తం 96 మంది నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ప్రిపరేషన్ పై కోచింగ్, కెరీర్ గైడెన్స్ అందించారు. ప్రభుత్వ బీసీ హాస్టల్లో విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించడం కాకుండా బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు గ్రామాలను సందర్శించి 2026- 27 విద్యా సంవత్సరానికి తమ పిల్లలను ప్రభుత్వ బీసీ హాస్టల్ లో చేర్పించేందుకు తల్లిదండ్రులను చైతన్యపరిచారు.

### సూర్యాపేట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

సూర్యాపేట జిల్లాలోని 21 ప్రభుత్వ ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ గిరిజన సంక్షేమ హాస్టల్లో ఆశ్రమ పాఠశాలల హాస్టల్లో కిచెన్ అండ్ సానిటేషన్ డ్రైవ్ నియమించిన ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏప్రిల్ 21న స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్ ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 14 గిరిజన హాస్టల్ లు ప్రభుత్వ భవనాల్లో ఉండగా, ఏడు హాస్టల్ లు అద్దె భవనాల్లో నడుస్తుండడంతో చిన్నపాటి మరమ్మతులను కూడా పూర్తి చేశారు. ఏప్రిల్ 23న హెడ్మాస్టర్ ఠ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పేరెంట్ - టీచర్ సమావేశాలు నిర్వహించి హాస్టల్లో ప్రభుత్వం ఇస్తున్న ఆహార నాణ్యత, ఆరోగ్య పరిస్థితులు వివరించారు. హైదరాబాదులో ఏప్రిల్ 25 నుంచి మే 9వ తేదీ వరకు జరిగే వేసవి శిబిరంలో కంప్యూటర్ బేసిక్స్, కళ అండ్ క్రాఫ్ట్, వ్యాసరచన, వక్తృత్వ, కథరచన, కథనం, తెలుగు ఇంగ్లీష్ స్పెల్ బి పద్యాలు పాడటం లాంటి సాహిత్య కార్యక్రమాలు, నృత్యం, పాటలు, సాంస్కృతి కార్యక్రమాలు, కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ, చేతులపై మెహందీ తయారీ రూపకల్పన, ఆటలు, క్రీడలు, యోగ తదితర సమ్మర్ క్యాంపు కోసం నెమ్మికల్ బాలుర హాస్టల్ నుండి ఐదుగురు విద్యార్థులు, బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు క్యాంపుకు పంపించబడ్డారు. ఏప్రిల్ 26న బడిబాట కార్యక్రమంలో





భాగంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ హాస్టల్లో తమ పిల్లలను చేర్పించే విధంగా తల్లిదండ్రులను స్వయంగా కలుసుకొని ప్రోత్సహించారు.

### సూర్యాపేట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

జిల్లాలో గల నాలుగు తెలంగాణ మైనార్టీల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ ఏప్రిల్ 20న నిర్వహించారు. ఏప్రిల్ 21న స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ల స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్, ఏప్రిల్ 22న జిల్లాలోని మైనార్టీ పాఠశాలలు, కళాశాలల భవనాలకు మరమ్మతులు, ఏప్రిల్ 23న పేరెంట్ టీచర్ మీటింగులు, ఏప్రిల్ 24న నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఏప్రిల్ 25న వేసవి శిబిరాలు చేపట్టారు. ఏప్రిల్ 26న తల్లిదండ్రులు తమ పిల్లలను 5వ తరగతి, ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు, అలాగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో తమ పిల్లలను వరకు చేర్పించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించారు.
సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆధ్వర్యంలో ఆదేశాలకు అనుగుణంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి దయానందరాణి, బీసీ సంక్షేమ జిల్లా అభివృద్ధికి అధికారి టి. నర్సింహులు, గిరిజన సంక్షేమ అధికారి శంకర్ నాయక్ తదితరులతోపాటు ఇతర అధికారులు, సిబ్బంది ప్రజా పాలన విజయవంతానికి కలెక్టర్ తేజస్ ఇచ్చిన కార్యాచరణ కు అనుగుణంగా కంకణ బద్ధులై కార్యక్రమాలను పూర్తి చేశారు.



# ఈనెల 20 వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్

- లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- రాజీయే రాజ మార్గము.
- కే నరసింహ ఐపిఎస్, ఎస్పి

సూర్యాపేట ప్రజాహోరు

20 తేది రోజు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు కోరారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ ఇలా రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకోవచ్చు అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది



## జూలై నుంచి కల్కి-2 రెగ్యులర్ షూటింగ్




ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## పెద్ది సినిమాలో ముద్దు సన్నివేశం

**జాన్వీ పాత్రపై నెటిజన్ల విమర్శలు**

**ప్రేక్షకుల మనోభావాలు గౌరవిస్తామన్న బుచ్చిబాబు**




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ పాత్రకు ప్రశంసలు దక్కినప్పటికీ జాన్వీకపూర్ రోల్‌పై మాత్రం విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇందులోని ఓ ముద్దు సన్నివేశం నెట్టింట వైరల్‌గా మారింది. ఏ సందర్భం లేకుండా ఉద్దేశపూర్వకంగా దాన్ని పెట్టారంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఆమెను గ్లామర్ వరకే పరిమితం చేశారని పోస్ట్‌లు పెడుతున్నారు. దీనిపై తాజాగా దర్శకుడు బుచ్చిబాబు స్పందించారు. ఆ సన్నివేశాలకు ప్రేక్షకుల నుంచి ఇంత ప్రతికూల స్పందన వస్తుందని తాను ఊహించలేదని బుచ్చిబాబు పేర్కొన్నారు. రామ్ చరణ్, జాన్వీకపూర్ మధ్య ఒక ఆహ్లాదకరమైన, సరదాగా సాగే ప్రేమకథను చూపించాలనేదే తమ ఉద్దేశమని ఆయన వివరించారు. ప్రేక్షకులకు కలిగిన అసంతృప్తిని దృష్టిలోఉంచుకుని, రాబోయే రోజుల్లో పాత్రలను, సన్నివేశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉంటామని అన్నారు. ఇకపై అలాంటి సన్నివేశాలు ప్రేక్షకులకు నచ్చేవిధంగా ప్రెజెంట్ చేస్తామని ఆయన తెలిపారు. మహిళలంటే తనకు ఎప్పుడూ అపారమైన గౌరవం ఉందని దర్శకుడు బుచ్చిబాబు తెలిపారు. హీరోయిన్ పాత్రను చూపించిన విధానంతో పాటు కొన్ని సన్నివేశాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సెలబ్రిటీలు సైతం వీటిని తప్పుపడుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో బుచ్చిబాబు వివరణ ఇచ్చారు. క్షమాపణలు కోరుతూ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

'ఒక దర్శకుడిగా.. సినిమాతో ప్రేక్షకులను అలరించాలి, వారిలో స్ఫూర్తి నింపాలని, వారితో మమేకం కావాలని నేను అనుకుంటాను. ఎవరినీ అసౌకర్యానికి గురిచేయాలని, అగౌరవపరచాలని చూడను. 'పెద్ది'లోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు మా దృష్టికి వచ్చాయి. వాటిని తీవ్రంగా పరిగణించాం. తెరపైన, తెర వెనుక కూడా మహిళలంటే నాకు ఎప్పుడూ అపారమైన గౌరవం ఉంది. మహిళల పాత్రలను అగౌరవపరచడం నా ఉద్దేశం కాదు. ఈ సినిమాలో సన్నివేశాలు మీ మనోభావాలు దెబ్బతీసేలా ఉంటే.. మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నాను' అని బుచ్చిబాబు తన పోస్ట్‌లో రాశారు. ఇక విమర్శలు వస్తోన్న నేపథ్యంలో ఆయా సన్నివేశాల్లో మార్పులు చేస్తున్నట్లు బుచ్చిబాబు తెలిపారు.

## విమర్శలు కూడా సృజనాత్మకతగానే చూడాలి


**నటి అనసూయా భరద్వాజ్**

సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణయించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తు న్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనాత్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ మీడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే

# పెద్దికి ఊహించని విజయం దర్శక,నిర్మాతల ఆనందం

'మేం నమ్మిన విషయాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. స్ఫూర్తిదాయకమైన 'పెద్ది' సినిమాని తమ పిల్లలతో కలిసి కుటుంబాలు ఆస్వాదిస్తున్నాయి. రానున్న పది రోజుల్లో 'పెద్ది' మరింత పెద్ద విజయంగా నిలుస్తుంది' అన్నారు బుచ్చిబాబు సానా. ఆయన దర్శకత్వంలో... రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పించాయి. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా బాక్సాఫీస్ ఛాంపియన్ పేరుతో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది చిత్రబృందం. దర్శకుడు మాట్లాడుతూ 'చాలా పెద్ద విజయం ఇది. ముందస్తు ప్రదర్శనల నుంచే నా ఫోన్ ఆగకుండా మోగుతోంది. నా తొలి చిత్రం 'ఉప్పెన' కంటే పది రెట్లు మించిన స్పందన వచ్చింది. సినిమా చూసినవాళ్లంతా ఎంతో స్ఫూర్తి పొందామని చెబుతున్నారు. రామ్‌చరణ్ పడిన కష్టాన్ని అందరూ గుర్తించారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ఆదరణతో అద్భుతంగా దూసుకుపోతోంది 'పెద్ది' చిత్రం. తొలి రోజే రూ.135 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. రామ్‌చరణ్ కెరీర్‌లోనే అత్యుత్తమైన సినిమాగా నిలుస్తూ, రికార్డ్ స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది. నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ 'తెలుగులో ఇప్పటివరకూ చూడని ఓ కొత్త రకమైన క్రీడా నేపథ్యంలోని సినిమా ఇది. పిల్లలకు ఎంతగానో ఉపయోగపడే చిత్రం. అందుకే ఇంటిల్లిపాదీ వెళ్లి చూడాలని కోరుతున్నాం. దర్శకుడు బుచ్చిబాబు రాసిన కథ, అద్భుతమైన రామ్‌చరణ్ నటన కారణంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది' అన్నారు.




# రామాయణ, వారణాసి బడ్జెట్ లెక్కలు

**హైప్ క్రియేట్ చేస్తున్నారని కొట్టి పారేసిన మనోజ్**

రామాయణ' పై 4000 కోట్ల బడ్జెట్ పెట్టారు. పాన్ ఇంటర్నేషనల్ మూవీ 'వారణాసి', 1300 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోంది. రామాయణ, వారణాసి బడ్జెట్ షాక్ ఇస్తోంది. అయితే ఇందులో ఎంతమాత్రం నిజం లేదని ఇదంతా కేవలం హైప్ క్రియేట్ చేయడానికే అని బాలీవుడ్ యాక్టర్ మనోజ్ బాజ్‌పాయ్ తేల్చి పారేసాడు.

రాజమౌళి అంటేనే బ్జడెట్. తెలుగు తెరకే కాదు, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌కు భారీ బ్జడెట్, భారీ వసూళ్లు ఎలా ఉంటాయో చూపించాడు రాజమౌళి. తెలుగు సినిమా బ్జడెట్ 20 కోట్ల లోపే ఉన్న సమయంలో, 'మగధీర' పై 40 కోట్లు పెట్టించాడు. బాక్స్ ఆఫీస్ దగ్గర 50 కోట్ల మార్కు దాటిన తొలి చిత్రంగా 'మగధీర' నిలిచింది. ఇక 'బాహుబలి 2' తో రాజమౌళి సెట్ చేసిన రికార్డులు ఇప్పటికీ కొన్ని చోట్ల పదిలంగానే ఉన్నాయి. మరి ఇంత ట్రాక్ రికార్డు ఉన్న రాజమౌళి, 'వారణాసి' తో పాన్ ఇంటర్నేషనల్‌కు పరిచయం అవుతున్నాడు. దీనికి తగ్గట్టే బ్జడెట్ పెంచేసాడు. 'వారణాసి' 800 కోట్ల బ్జడెట్‌తో మొదలైంది. సెట్స్ పైకి వెళ్ళాక 1000 కోట్లు అన్నారు. ఏడాది పాటు షూటింగ్ పూర్తి చేశాక, 1300 కోట్లకు వెళ్ళిందన్నారు. సినిమా పూర్తి అయ్యేసరికి 1500 కోట్లకు చేరినా ఆశ్చర్యం లేదు. బాలీవుడ్ యాక్టర్ మనోజ్ బాజ్‌పాయ్, రామాయణ, వారణాసి బ్జడెట్‌పై చేసిన షాకింగ్ కామెంట్స్ వైరల్ అయ్యాయి. ఈ సినిమాల బ్జడెట్ లెక్కలన్నీ కేవలం పిఆర్ టీం స్టంట్ అని ఆయన అభిప్రాయపడ్డాడు. 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఇదే తంతు నడుస్తోందని, హైప్ కోసం చెప్పే నంబర్స్ అంటూ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. 4 వేల కోట్ల బ్జడెట్‌తో హిందీ 'రామాయణ' తెరకెక్కుతోంది. ఒక్కో పార్ట్‌కు 2000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. దాదాపు సగం పైగా బ్జడెట్ వీఎఫ్ఎక్స్ కే ఖర్చు పెడుతున్నారట. ఎన్ని కోట్లు పెట్టినా 4000 కోట్ల బడ్జెట్ అనేది నమ్మేలా లేదంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్ చెప్పిన పిఆర్ టీం బ్జడెట్ లెక్కల్లో ఎంత నిజం ఉందో లేదో గానీ, ఈ కామెంట్స్ పెద్ద చర్చకు దారితీశాయి. మనోజ్ నటిస్తున్న 'గవర్నర్' మూవీ 12న రిలీజ్ అవుతోంది. సినిమా వస్తోందన్న సంగతి చాలామందికి తెలియడం లేదు, అందుకే తన సినిమాకు హైప్ తీసుకొచ్చేందుకే ఇలా మాట్లాడాడంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.




# కాక్‌టెయిల్-2 లో నటించడానికి భయపడ్డా: రష్మిక

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపించనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.



Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No